తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
01 అక్టోబర్ 2025
సంపుటి : 2
సంచిక : 342
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సిఎం రేవంత్‌ను కలిసిన
# క్రికెటర్ తిలక్ వర్మ

శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి

ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి



హైదరాబాద్, (తరంగాలు)
: ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం

మిగతా 2లో

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



హైదరాబాద్(తరంగాలు)
నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో

## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు


2లో

## వచ్చే జనవరిలో
# క్వాంటమ్
## కంప్యూటింగ్ ప్రారంభం

- సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం
- సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం
- ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి
- విశాఖ సదస్సులో ఆలచోనలు పంచుకుందాం
- ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు

మిగతా 2లో




న్యూఢిల్లీ, (తరంగాలు)
సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్ర బాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో,సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14,

## సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు




- ఐబొమ్మకు పోలీసుల ఘాటు హెచ్చరిక
- పైరసీ భూతంపై సినీ పెద్దలకు సివి ఆనంద్ వెల్లడి

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

- కిచెన్ క్యాబినెట్‌లు,
- అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం
- కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

2లో





# రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు

- ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్
- ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఎయిర్‌బస్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ వివరణ

న్యూఢిల్లీ(తరంగాలు)
రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని

- మిగతా 2లో పేజీలో

జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



## వైఎస్ షర్మిల వ్యాఖ్యలు దురదృష్టకరం

(మొదటి పేజి (తరువాయి)

విమర్శలు బాగోలేవని...మతాన్ని తప్పుపట్టే విధంగా ప్రకటన చేయడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరు బిడ్డలు హిందూమతాన్ని విమర్శించడం బాధాకరమన్నారు. హిందూ మతాన్ని కించపరిచేలా రాష్ట్రంలో జగన్ పాలన సాగిందని వ్యాఖ్యలు చేశారు. హిందూధర్మాన్ని సనాతన ఆచారాలు మరిచిపోయారన్నారు. ఆలయాలకు బదులుగా టాయిలెట్లు కట్టమంటూ కించపరిచే విధంగా మాట్లాడటానికి సిగ్గుగా లేదా అంటూ ÷ర్ అయ్యారు. 1000 ఆలయాలు కట్టిస్తామని తాము చెబితే, షర్మిల టాయిలెట్లు కట్టమని మాట్లాడటం హిందువులని కించపరిచడమే అని అన్నారు. 'మీ భావం అర్థంకావడం లేదు. సుపరిపాలనలో అన్ని కులాలను గౌరవిస్తాం అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. వేదాన్ని రక్షించుకోవాలని, నేర్చుకున్న వారికి వేతనం ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గం, అధికారులు.. ఆగమ పండితుల ఆదేశాల మేరకే పని చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పూజలు లేని ఆలయాలను దూపదీప నైవేద్యం పథకం కింద పరిరక్షిస్తున్నామని తెలిపారు. భగవన్ నామస్మరణ కోసం ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తున్నామని... 476 ఆలయాలకు పాలకవర్గం ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20 కోట్లు ఆదాయం ఉన్న ఆలయాలు ఎనిమిది ఉన్నాయని.. పాలకవర్గం నియామకానికి ఉత్తర్వులు ఇచ్చామన్నారు.

## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

సిద్దిపేట,సెప్టెంబర్30
తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

వాషింగ్టన్,సెప్టెంబర్30అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

హైదరాబాద్,సెప్టెంబర్30:సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డీ క్వాలితో అభిమానులకు ఐబొమ్మ అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, ఆహా వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది. కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు.

## వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం

(మొదటి పేజి (తరువాయి)





15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొన్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాబి, వృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం.. ఇక, ప్రపంచస్థాయి ప్రమాణా లతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు. వైజాగ్ మంచి అందమైన నగరం.. పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరం విశాఖపట్నం.. మనందరి మంచి భవిష్యత్తు కోసమే భాగస్వామ్యం అవసరం అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సంస్కరణలతో వినియోగ దారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుంది అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ చెప్పుకొచ్చారు.

వసుధైక కుటుంబం అనే స్ఫూర్తితో భారత్ నిర్ణయాలు తీసుకుంటోంది అని తెలిపారు. కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు దేశ ప్రజల అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు లాంటి విజనరి లీడర్ ఉంటే ఏపీ అద్భుతంగా డెవలప్‌మెంట్ అవుతుందని వెల్లడించారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ






(మొదటి పేజి (తరువాయి)


కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు.
÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళు న్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది.నైల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం.
నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

## పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్




పాటు ప్రజలసంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

## రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు





హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు.
మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్ ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయ న్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
బుధవారం 01-10-2025

## స్థానిక సంస్థల్లో యువజన కాంగ్రెస్‌కు అవకాశాలు కాంగ్రెస్ పార్టీకి కొత్త శక్తి




జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 30,(తరంగాలు):రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తీగల నాగరాజ్ కోరారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవన దశలో ఉంది. ఈ సమయంలో యువతను ప్రోత్సహించి, వారిని రాజకీయాల్లో ముందుకు తేవడం పార్టీ బలోపేతానికి కీలకం. ఎటువంటి స్వార్థపరమైన ఆశలు లేని యువతే గ్రామాల్లో ప్రజలతో కలిసిపడి, వారికి తోడుగా నిలబడి, పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచగలరు.రాహుల్ గాంధీ ఆలోచనలు, ఆయన చూపిస్తున్న దిశ యువతలో విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి. అలాంటి సమయంలో స్థానిక సంస్థల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి కొత్త శక్తి, కొత్త ఉత్సాహం లభిస్తుంది.పార్టీకి కష్టాలు పడిన, త్యాగం చేసిన యువతను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడం పార్టీ భవిష్యత్తు దృష్ట్యా చాలా అవసరం. ప్రజలు కూడా యువత ముందుకు వస్తారని ఆశిస్తున్నారు. కాబట్టి ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని తీగల నాగరాజ్ తెలిపారు.

## కోరో కేర్ సెంటర్ ను ప్రారంభించిన శివ కోటిరెడ్డి





పరకాల సెప్టెంబర్ 30 తరంగాలు
పరకాల పట్టణంలో సోమవారం కోరమాండల్ వారి కోరోకేర్ సెంటర్ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఏరియా మేనేజర్ శివ కోటిరెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. శివ కోటిరెడ్డి మాట్లాడుతూ రైతులకు పురుగు మందులు అందుబాటులో ఉండే విధంగా కోరో కేర్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. రైతులకు కావలసిన ప్రతి ఒక్కటి కోరో కేర్ సెంటర్ లోనే అందుబాటులో ఉంటుందని పరకాల ప్రాంత రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల స్టోర్ మేనేజర్ మైన రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి బోల్తా పడిన లారీ..









పరకాల సెప్టెంబర్ 30 తరంగాలు
పరకాల – హన్మకొండ ప్రధాన రహదారిపై కామారెడ్డిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం. అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి బోల్తా పడిన లారీ. ఈ ప్రమాదం లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కు,మరో వ్యక్తి కీ తీవ్ర గాయాలు. పరకాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి సొంత గ్రామం శాయంపేట మండలం పత్తిపాక కు వెళ్తుండగా ఘటన. ఇద్దరి పరిస్థితి విషమం హాస్పిటల్ కు తరలింపు.లారీ అతివేగమే ప్రమాదానికి కారణమంటున్న స్థానికులు...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటుదాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సోమయ్య
- ప్రజల కోసం పోరాడే ఎర్రజెండా వైపే ప్రజల చూపు
- సిపిఎం లో పలువురు చేరికలు



జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 30,(తరంగాలు): స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో సిపిఎం సత్తా చాటనున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు కాపర్తి సోమయ్యలు పేర్కొన్నారు.ఐమండలంలోని కునూరు గ్రామంలో సిపిఎం సమావేశం రాయపురం బిక్షపతి అధ్యక్షతన జరిగింది.ఎర్రజెండానే ప్రజల భవిష్యత్తు అని ఎర్రజెండా సిపిఎం వైపు ప్రజలు చూస్తున్నారని ఇటీవల పెద్ద ఎత్తున పార్టీలో చేరికలు పెరిగాయని అందులో భాగంగా ఈరోజు కూనూరు గ్రామంలో సిపిఎం పార్టీలో ఇల్లందుల రామస్వామి, బైకాని కుమార్ , తో పాటు పలువురు సిపిఎం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు ల సమక్షంలో సిపిఎంలో చేరారు పార్టీ కండువ కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు రాపర్తి సోమయ్యలు మాట్లాడుతూ జఫర్గడ్ మండలంలో సంవత్సరాల తరబడి వివిధ సామాజిక తరగతులు రైతులకు కూలీలు మహిళలు యువకులు విద్యార్థులు కార్మికులు సమస్యల పరిష్కారం కోసం అనేకప్రజా ఉద్యమాలు నడిపిన పార్టీ సిపిఎం నే అని అన్నారు అన్ని రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు చూశారని అన్ని రాజకీయ పార్టీల పాలన లో విసిగి చెందిన ప్రజలు ఇక ఈ దేశానికి ఎర్రజెండా తప్ప మరో మార్గం లేదని ఎర్రజెండా వైపే ప్రజల ఆలోచిస్తున్న పరిస్థితులు మెరుగవుతున్నాయని అన్నారు అందులో భాగంగానే సిపిఎం వైపు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు స్థానిక సమస్యల పరిష్కారం కోసం స్థానిక సంస్థల్లో ప్రజలకు న్యాయం జరగాలంటే స్థానికంగా నీతి నిజాయితీ కలిగిన కమ్యూనిస్టులు గెలిస్తేనే నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందన్నారు అందుకే స్థానిక ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో కునూరు గ్రామంలో కూడా సిపిఎం పోటీ చేస్తుందని మండలంలో బలమైన గ్రామాలలో సిపిఎం సత్తా చాటుతామని ప్రజలు అవకాశం కల్పించాలని కోరారు
ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కునూరు గ్రామ కార్యదర్శి శాగ యాదగిరి పార్టీ గ్రామ నాయకులు సకినాల కొమరయ్య మున్వర్ పాష, బైకాని రాజు ఓరుగంటి కుమార్ అనుమాలకనకయ్య , పెద్దపల్లి సతీష్, అభి తదితరులు పాల్గొన్నారు

## గౌడ కులస్థులకు కేటాయించిన వైన్ షాప్ లలో బినామీలు టెండర్లు వేయొద్దు

- బినామీలు టెండర్లు వేస్తే దుకాణాలు నడువకుండా అడ్డుకుంటాం
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30,తరంగాలు : వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్తులకు కేటాయించిన 15 శాతం రిజర్వేషన్ వైన్ షాప్ లలో ఇతర కులస్తులు బినామీ పేర్లతో టెండర్లు వెయ్యోద్దని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. మద్యపానీయము అమ్మడం గౌడ కులస్థుల కులవృత్తి అని, దీనిని గుర్తించిన గత ప్రభుత్వాలు వైన్ షాప్ లలో గౌడ కులస్థులకు 15శాతం రిజర్వేషన్లు కేటాయింరని, దీనిని జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు, బడనాయకులు గత సం. బినామీ పేర్ల మీద వైన్ షాప్ లకు టెండర్లు వేసి దుకాణాలను దక్కించుకొని లాభాలు గడించారని అన్నారు.
ఇప్పుడు జరుగుతున్న టెండర్ లలో గౌడ కులస్థులకు కేటాయించిన వైన్ షాప్ లలో బినామీలు టెండర్లు వేస్తే అడ్డుకుంటామని, అడ్డదారిలో బినామీల పేర్ల మీద ఇతర కులస్థులు వైన్ షాప్ లు దక్కించుకున్న నడవకుండా చూస్తామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.

## అభివృద్ధి ప్రధాతలకు పాలాభిషేకం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి




కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్. 30, తరంగాలు:
కేసముద్రం మండలానికి సర్కిల్ ఆఫీస్ మంజూరైన సందర్భంగా మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పొట్టిశ్రీ రాములు సెంటర్ నందు బానసంచాలు కాల్చి సర్కిల్ ఆఫీస్ మంజూరుకు కృషి ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్ డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిహెచ్ వసంతరావు,ఓలం రమేష్, ఎండీ ఆయుబ్ ఖాన్,మాజీ సర్పంచులు సాంబయ్యా,భూక్యా శ్రీను,సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,ఓలం కృష్ణమూర్తి,మాజీ ఉప సర్పంచ్లు పోలేపాక నాగరాజు,బానోత్ వెంకన్న, రఫీ,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,సమ సుధాకర్,మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,పోకల శ్రీనివాస్,ఎండీ తాజోదీన్,ఎండీ రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్,కమల్,నయీం,పరకాల కుమార్, భూలోక్ రెడ్డి,అల్లం నిరంజన్,నరేష్,బన్నిశెట్టి వెంకటేష్,ఎలందేర్,విక్కి,ప్రభు, ఆంగోత్ బాల,మామిడిశెట్టిమల్లయ్య,ఉప్పలయ్య,ఉప్పునూతల శ్రీను,తోట అఖిల్,తరాల వీరేష్,కొట్టే రాకేష్,బాధ్య, ముజ్జు షేక్,పాల ముకేష్,హరి కృష్ణ, ఎండీ సమీర్,అభి, కొల్లూరుశ్రీనివాస్,దుశాంత్,నేతాజీ, దీపక్,బలు,తోట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ,జడ్పిటిసి,గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

### రాజకీయ పార్టీ నాయకులు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్,ప్రతినిధి, సెప్టెంబర్.30,తరంగాలు:జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) నీ పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు,ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ తెలిపారు.మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సిపిఓ అశోక్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ హరిప్రసాద్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఆర్టీవో జైపాల్ రెడ్డి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ డిఇఓ దక్షిణామూర్తి, మెటీరియల్ మేనేజ్మెంట్ అదనపు కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, ఎక్స్పెండిచర్ వెంకటేశ్వర్లు, అబ్జర్వర్ మేనేజ్మెంట్ డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, బ్యాలెట్ పేపర్ డిఆర్డిఓ మధుసూదన రాజు, మీడియా కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హెల్ప్లైన్ గ్రీవెన్స్ పుల్లారావు, నివేదికలు సమర్పణ జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎంసిఓసి, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, మానిటరింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ పీడీ హనుమ, నియమించడం జరిగింది,



# వరంగల్ కు సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ సాధించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30,తరంగాలు : వరంగల్ లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అహర్నిశలు కృషి చేసి వరంగల్‌లో సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ మంజూరు తీసుకొచ్చారు.వరంగల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెల్నెస్ సెంటర్ సాధనలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేసిన కృషి ఫలించింది. ఎన్నో ఏండ్లుగా ఈ డిమాండ్ ఉన్నప్పటికీ గత పాలకులు ఎవరు పట్టించుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యుల కష్టాలను గుర్తించిన ఎంపీ డా. కడియం కావ్య వరంగల్ నుండి డిల్లీ వరకు అనేక సార్లు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం జరిపి సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను వరంగల్‌కు తీసుకురావడంలో ఎంపీ కృషి ఫలితమిచ్చింది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఇప్పటివరకు హైదరాబాద్‌లోని సిజిహెచ్ఎస్ సెంటర్లకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేది. దీని వల్ల వృద్ధులైన పెన్షనర్లకు తీవ్ర ఇబ్బందులు కలిగేవి. ఇప్పుడు వరంగల్‌లోనే సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కావడం వల్ల వేలాది కుటుంబాలకు ఉన్నత స్థాయి వైద్యసేవలు, సులభమైన మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరానికి ఇది అత్యంత అవసరం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది సౌలభ్యం కోసం వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కావడం చాలా సంతోషకరం అన్నారు. ఇకపై వైద్య సేవల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదు అని తెలిపారు. వెల్‌నెస్ సెంటర్‌ఏర్పాటు కోసం అనువైన భవనాన్ని వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్, సిజిహెచ్ఎస్ కమిషనర్ లకు ఎంపీ సూచించారు. వరంగల్ కు వెల్నెస్ సెంటర్ మంజూరు కోసం గతంలో కేంద్ర మంత్రులను కలిసి పలుమార్లు కలవడంతోపాటు, వివిధ రాష్ట్రాల్లో వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు విషయంలో ఆయా రాష్ట్రల ఎంపీలను సమన్వయం చేసి వినతిపత్రం ముందుకు తీసుకుపోవడానికి ఎంపీ కృషి చేసారు. ఈ కృషి ఫలితంగానే వెల్ నెస్ సెంటర్ కు సిబ్బంది కేటాయింపు అలాగే వెల్ నెస్ సెంటర్లలను ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రతిపాదన లను ముందుకు తీసుకు వెళ్లడానికి అవకాశం లభించింది.అదే సమయంలో వరంగల్ అభివృద్ధి కోసం మరిన్ని కేంద్ర సంస్థలు, సదుపాయాలను



తీసుకురావడానికి కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య హామీ ఇచ్చారు.ఈ మేరకు వరంగల్ కు సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ మంజూరు కోసం అహర్నిశలు కృషి చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ లోకన్నులపండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.



కల్వకుర్తి.సెప్టెంబర్ 30 తరంగాలు ప్రతినిధి.

కల్వకుర్తిపట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారిద ర్శనమిచ్చారు .ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచేకుంకుమార్చన,భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, చండీ మహా హెూమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందెరవిలుతెలిపారు.ఆనతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం కోలాటాలు దాండియా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు,మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్ధిధాత్రి అలంకారంలో అమ్మవారు



వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 30,తరం గాలు : ఐనవోలు శ్రీ మల్లికా ర్జున స్వామి దేవస్థాన ఆవరణలో గల శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయ నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మ వారు సిద్ధిధ ాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ చక్రార్చన, నిత్యాహ్ని కము కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ,శ్రీనివాస్, నరేష్ శర్మ, దేవేందర్ మరియు భక్తులు అర్చక సిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు.

## ఉరుకొండ పేట గ్రామ సర్పంచ్ గా పోటీలో దత్తాత్రేయ శర్మ

### అవకాశం ఇస్తే ఉరుకొండ పేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా దత్తాత్రేయ శర్మ



కల్వకుర్తి.సెప్టెంబర్ 30 తరంగాలు ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో నిత్య పూజలు చేస్తూ పూజారిగా ఉన్న తను ఊరుకొండ పేట గ్రామాన్ని అన్ని గ్రామాల కన్నా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సర్పంచ్ గా ప్రజల ముందుంటానని ఈసారి ఊరుకొండ పేట సర్పంచ్ గా ప్రజలు దీవించి ఆశీర్వదిస్తే ఊరుకొండ పేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని దత్తాత్రేయ శర్మ అంటున్నారు. ఊరుకొండ పేట గ్రామాన్ని దత్తత తీసుకునే విధంగా దత్తాత్రేయ శర్మ అభివృద్ధి పనులు చేస్తానని సి.సి.రోడ్లు మురికి కాలువలు. తమ దృష్టికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య వద్దకు వెళ్లి పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు వాటర్ ప్రాబ్లం కాకుండా తనను ఆశీర్వదించి సర్పంచ్ గా అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రభుత్వ పరంగా కాకుండా తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి ప్రజలకు మంచినీటి కష్టం లేకుండా చేస్తానని అలాగే ఉరుకొండ పేట గ్రామంలో తనను అభిమానించే వ్యక్తులు చాలా మంది ఉన్నారని వారి ఆశీర్వాదంతో తప్పకుండా ఈసారి జరగబోయే ఎలక్షన్లలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండడం జరుగుతుందని ఊరుకొండ పేట గ్రామంలో పెద్ద నుండి చిన్న వరకు వృద్ధులు. యువకులు గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపియాలని ఆయన కోరారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలుచేయాలి

### ప్రజాప్రతినిధులను కోరిన యంపీడీఓ



పరకాల సెప్టెంబర్ 30 తరంగాలు

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ గ్రామ పంచాయతీలు మరియు మండల పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించడానికి నిన్న నోటిఫికేషన్ షెడ్యూల్ జారీ చేసి వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో పరకాల మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు సహకరించాలని పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన 24 గంటల లోపు ప్రభుత్వ కార్యాలయాలలో ఎలాంటి ప్రజా ప్రతినిధుల పోటోలు కానీ రాజకీయ రాతలు కానీ తుడిచి వేయాలని అలాగే 48 గంటల లోపు పబ్లిక్ స్థలాలలో 72 గంటల లోపు ప్రైవేటు ప్రాపర్టీలలో తొలగించాలని మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

## ఇనుగుర్తి మండల అభివృద్ధిలో ముందుంటా- ఎంపీ రవిచంద్ర



వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30,తరంగాలు : ఇనుగుర్తి మండల కేంద్రానికి పోలీస్ స్టేషన్ ను మంజూరు చేస్తూ జీవో నం.116 ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.కేసముద్రం మరియు నెల్లికుదురు మండలాల నుండి మొత్తం 13 గ్రామాలను ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోకి మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.స్థానిక సంస్థల నేపథ్యంలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు పట్ల ఇనుగుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తన స్వస్థలం ఇనుగుర్తి గ్రామాన్ని మండలంగా సాధించడంలో గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి మెప్పించి ఇనుగుర్తి మండలాన్ని సాధించడంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన వంతు కృషి చేశారు. మండలం ఏర్పడిన తొలినాళ్లలోనే కావలసిన రావలసిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సంబంధిత శాఖలకు ఎంపీ. రవిచంద్ర లేఖలు రాశారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి మరియు పలు గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకీ తన ఎంపీ నిధులు కేటాయిస్తూ మండల అభివృద్ధిలో ఎంపీ రవిచంద్ర ముందు వరుసలో ఉన్నారు.

## విచ్చలవిడిగా వైన్స్ నుండి, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా

సంగెం సెప్టెంబర్30 తరంగాలు

ఒకపక్క రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలై స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం తరలింపు చేస్తున్నరు. సంగెం మండల కేంద్రంలో ఉండబడిన రెండు మద్యం షాపులు ఈసారి జోరుగా సద్దులు,దసరా పండగలను నిర్వహించుకోవడాన్ని అదునుగా భావించి వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక కోటర్ మద్యం బాటిల్ కు 10 నుంచి 20 రూపాయలు వరకు ఎమ్మార్పీ పైన పెట్టుకొని విచ్చలవిడిగా దందాలను కొనసాగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

## హైదరాబాద్ సి.పి.గా బాధ్యతలు తీసుకున్న వి.సి. సర్జనర్ ఐపిఎస్ నుశాలువాతోసన్మానించిన చింతపల్లి వెంకటయ్య గౌడ్.



సెప్టెంబర్ 30. తరంగాలు ప్రతినిధి

హైదరాబాద్ లోని కళాభవన్ లో ఆర్టీసీ ఎం.డి.సర్జనర్ గతంలో బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలు నిర్వహించిన సజ్జనర్ ఐ.పీ.ఎస్.బస్ భవన్ ఎండిగా మచ్చలేని మనిషిగా చక్కటి ఘనతసాధించారు.అనంతరం ఇటీవల ట్రాన్స్ ఫర్ లో భాగంగా హైదరాబాద్ సి.పి.గా కమిషనర్ గా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా కళాభవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాడుగుల మండలం కలకొండ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన అలాగే సీసీ కెమెరాలు సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా సర్జనార్ ఐ.పీ.ఎస్.ని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఐపీఎస్ సజ్జనర్ మాట్లాడుతూ మాడుగుల మండలం కలకొండ గ్రామంలో సొంత ఖర్చులతో దొంగతనాలు జరగకుండా కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని కలకొండ గ్రామ రైతుబిడ్డ చింతపల్లి వెంకటయ్య గౌడ్ ను అభినందించారు.

## మహా రుద్రయాగ కమిటీని సన్మానించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు

### మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ..



పరకాల సెప్టెంబర్ 30 తరంగాలు మంగళవారం రోజున పరకాల పట్టణం లో నవంబర్ 3 సోమ వారం రోజున శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో కార్తీక మాస మహా రుద్రయాగ మహెూత్సవం ఏర్పాటు చేయగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ని హనుమకొండలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మహా రుద్రయాగ కమిటీ సభ్యులు, ఈ మహా రుద్ర యాగానికి నా వంతు సహకారాలు అందిస్తానని ఈ యాగానికి కావలసిన సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తానని, కమిటీ సభ్యులను సన్మానించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మహా రుద్ర యాగ కమిటీ సభ్యులు కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ఎర్రం లక్ష్మణ్, పిట్ట వీరస్వామి, పంచగిరి శ్యామ్, గందె రవి, ఆలయ డైరెక్టర్ తోట రవి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ?

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్?లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్?గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్? సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్?మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్?మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్?లో ఛాంపియన్?గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది.

# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ కు చోటు

ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్,



ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు.భారత్–ఏ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హెూమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు.



# బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన తిలక్ వర్మ

భారత్ తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ మీద ఫైనల్లో విజయంతో ఆసియా కప్ 2025 ట్రోఫీని సాధించింది. అయితే పహల్గాం ఉగ్రదాడి, పాక్ బోర్డు చర్యల ఫలితంగా పాకిస్తాన్ మంత్రి, ఏసీసీ అధ్యక్షుడు మోహ్సిన్ నక్వీ చేతుల మీదుగా తీసుకోవాల్సి రావడంతో ఆసియా కప్ ట్రోఫీని భారత ఆటగాళ్లు నిరాకరించడం తెలిసిందే. అయితే ఫైనల్లో ఛేజింగ్ లో భారత్ తడబాటుకు లోను కాగా, కీలక సమయంలో బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన ప్లేయర్ తెలుగు తేజం తిలక్ వర్మ. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 147 పరుగులకు పరిమితం కాగా, ఛేజింగ్‌లో ఈసారి అభిషేక్ శర్మ త్వరగా ఔటయ్యాడు. ఆ వెంటనే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వికెట్ చేజార్చుకోవడం, మరో కీలక ఆటగాడు శుభ్‌మన్ గిల్ సైతం ఔటయ్యాడు. దాంతో కేవలం 20 పరుగులకే భారత్ టపార్డర్ 3 కీలక వికెట్లు కోల్పోయింది. మరోవైపు గాయంతో కీలక ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా సైతం జట్టులో లేడు. మ్యాచ్ ఏమవుతుందా అని భారత అభిమానుల్లో, జట్టులోనూ కంగారు మొదలైంది. కానీ తీవ్రమైన ఒత్తిడిలో నిలబడి ఛేజింగ్‌ను పూర్తి చేశాడు తిలక్ శర్మ. 22 ఏళ్ల యువకుడు ఆసియా కప్ లాంటి ఫైనల్ మ్యాచులో ఒత్తిడిని జయించి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. అసలే ప్రత్యర్థి పాకిస్తాన్ కావడంతో జాగ్రత్తగా ఆడిన తిలక్ చివర్లో వేగం పెంచి షాట్స్ ఆడాడు. శివం దుబేతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో రికార్డు స్థాయిలో 9వ సారి ఆసియా కప్ విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్ మ్యాచ్ సూపర్ స్టార్ తిలక్ వర్మ గురించి ఆసక్తికర విషయాలు ఇక్కడ అందిస్తున్నాం. తిలక్ వర్మ పూర్తి పేరు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ. తిలక్ 2002 నవంబర్ 8న హైదరాబాద్‌లో జన్మించాడు. నాన్నది మేడ్చల్, కాగా అమ్మది భీమవరం అని ఓసారి తెలిపాడు. పేరుతో ఠాకూర్ అని చూసి వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చామని కొందరు అనుకోవచ్చు. కానీ తాత ముత్తాతల నుంచి కూడా తరతరలా నుంచి ఇక్కడే ఉంటున్నాం. తాను కూకట్‌పల్లిలో జన్మించగా.. తన తల్లిదండ్రులు సైతం నగరంలోనే పుట్టారని తెలిపాడు. తిలక్ వర్మకు అన్న ఉన్నాడు. తను బీటెక్ చేశాడు. అతడు బ్యాడ్మింటన్‌లో నేషనల్ లెవల్‌కు వెళ్లాడు. తండ్రి ఎలక్ట్రికల్ వర్క్ చేసేవారని తెలిపాడు. తెలంగాణ బిడ్డ ఇక్కడ అని కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఏపీకి చెందిన వ్యక్తి విజయాలు సాధిస్తే తెలంగాణ వాడు అయ్యాడా అని ట్రోల్ చేశారు. అయితే తాను తెలంగాణకు చెందిన వాడినని తిలక్ ఓ వీడియోలో స్పష్టం చేశాడు.తిలక్ వర్మ చిన్నతనంలో అతడికి తండ్రి క్రికెట్ కోచింగ్ ఇప్పించడంలో ఇబ్బంది పడ్డారు. కోచింగ్ ఖర్చులు భరించలేకపోయేవారు. టెన్నిస్ బంతితో ఆడుతున్న సమయంలో మొదటి కోచ్ సలాం బయాష్ తిలక్ ను గుర్తించాడు.

# టీమ్‌ఇండియాకు బీసీసీఐ బెస్ట్ విషెస్?!



రానున్న మరికొన్ని గంటల్లోనే మహిళల వన్డే వరల్డ్? కప్ ప్రారంభం కానుంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గువాహటిలో భారత్, శ్రీలంక జట్లు మ్యాచ్? ఆడనున్నాయి. ఈనేపథ్యంలో టీమ్? ఇండియాను ప్రశంసిస్తూ బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్? చేసింది. దానికి 'కలతోనే అన్నీ మొదలవుతాయి' అనే క్యాప్షన్ అటాచ్? చేసి విడుదల చేసింది.2 నిమిషాల 21 సెకన్ల డ్యూరేషన్? ఉన్న ఈ వీడియో టీమ్‌ఇండియా ఫ్యాన్స్?కు ఆకట్టుకునేలా రూపొందించారు. జట్టు సభ్యుల అరుదైన ఛైల్డ్? హుడ్? ఫొటోలనూ పొందుపరిచారు. దేశం కోసం వారు చేసిన, చేస్తున్న త్యాగాల గురించి తెలియజేశారు. టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం ఎంత పెద్ద కలో తెలిపారు. భారత జట్టు కేవలం 11 మంది ఆటగాళ్లు మాత్రమే కాదు కోట్లాది మంది అభిమానుల కలల ప్రతిరూపం. బీసీసీఐ షేర్ చేసిన తాజా వీడియోలో ఇదే విషయాన్ని టీమ్‌ఇండియా సభ్యులు హృదయపూర్వకంగా పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలోకి రాగానే అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. కామెంట్స్‌లో భారత్?కు అండగా నిలుస్తూ తమ ప్రేమను వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నీలో భారత మహిళలు పాక్ జట్టుతో తలపడనున్నారు. దీంతో మరోసారి ఇండోపాక్ మ్యాచ్? చూసే అవకాశం దక్కనుంది. మరి ఈ మ్యాచ్ ఎప్పుడు? ఎక్కడ? జరగనుందో తెలుసుకుందాం! భారత్– శ్రీలంక మ్యాచ్?తోనే ఈ టోర్నీకి తెర లేవనుంది. సెప్టెంబర్ 30 గువాహటి వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

ఆ తర్వాత రెండో మ్యాచ్?లోనే పాకిస్థాన్?తో పోరు ఉండనుంది. అక్టోబర్ 05న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ ఉండనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మ్యాచ్? శ్రీలంక రాజధాని కొలంబో వేదికగా జరగనుంది. మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అంటే మరో 5 రోజుల్లోనే పాక్?తో మ్యాచ్? ఉండనుంది.

సంపాదకీయం

# ఆదివాసీల అస్తిత్వ సమస్య !

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిసు న్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిం వ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ

ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజెన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది.

# హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

## డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు




వాషింగ్టన్,సెప్టెంబర్30హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్‌స్టలెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# ఇమిగ్రేషన్ నిబంధనల అమలు కట్టుదిట్టం

**ఓపిటి ప్రోగ్రామ్ విద్యార్థులు లక్ష్యంగా దాడులు**

వాషింగ్టన్,సెప్టెంబర్30 ట్రంప్ ప్రభుత్వం మరోసారి ఇమిగ్రేషన్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని నిర్ణయించింది. ఈసారి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్ కింద ప్రత్యేకంగా రెండేళ్ల స్టెమ్-ఓపీటీ పొడిగింపులో ఉన్న విదేశీ విద్యార్థుల నివాసాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు 3.3 లక్షలకు పైగా ఉండగా వీరిలో ఓపీటీలో 97,500 మంది నమోదై ఉన్నారు. ప్రభుత్వ తాజా చర్య భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ)కి చెందిన ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ(ఎఫ్‌డీఎన్ఎస్) నుంచి అధికారులు విదేశీ విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లను అప్రకటితంగా సందర్శిస్తున్నట్లు ఇమిగ్రేషన్ న్యాయవా దులు, విద్యార్థులు వెల్లడించారు. వీసా నిబంధనలను విదార్థులు పాటిస్తున్నదీ లేనిదీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి చదువుతున్న చదువుకు, ఫామ్ ఎ-983 కింద తీసుకున్న శిక్షణ ప్రణాళికకు పొంతన ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడంతోపాటు వ్యాలీడ్ ఎఫ్-1 స్టేటస్‌ని నిర్వహిస్తున్నదీ లేనిదీ అధికారులు చూస్తున్నారు. ఈ తనిఖీల సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు కొన్ని కీలక ప్రశ్నలు సంధిస్తున్నారు. ఉద్యోగ విధులేమిటి, అవి విద్యార్థి డిగ్రీకి ఏ విధంగా సంబంధించినవి, పని గంటలు, జీతం, శిక్షణ లక్ష్యాలు, ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెం ట్(ఈఏడీ) నిబంధనలు, హాజరు, విద్యార్హతలు వంటి ప్రశ్నలు విద్యార్థులకు అధికారుల నుంచి ఎదురవుతున్నాయి. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణులు అనేక సూచనలు అందచేస్తున్నారు. ఎ-1983 ఫారమ్‌ని విద్యార్థులు



అప్‌డేట్‌గా ఉంచుకోవాలి. ఉద్యోగ లేక చిరునామా మార్పులను యూఎస్‌సీఐఎస్‌కి, డిజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్(డీఎస్ఓ)కి ఎప్పటికప్పుడు తెలియచేయాలి. ఐడీ, ఆఫర్ లెటర్లు, పే స్లిప్స్, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉంచుకోవాలి. తనిఖీ అధికారి గురించి తెలుసుకుని ప్రశ్నలకు నిజాయితీగా జవాబులివ్వాల్సి ఉంటుంది.

# పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

## ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు- గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు



అమరావతి,సెప్టెంబర్30
రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కర ణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే పక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వాడుకోలేకపోయామని... అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ.9వేల కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందనని వెల్లడించారు. జగన్ దెబ్బకు పారిపోయిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకం పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని వ్యాఖ్యానించారు. 17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని మంత్రి తెలిపారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం, పీఎస్పీ, రెన్యూవల్ ఎనర్జీ, వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తక్కువ ఖర్చుకే ఇస్తామన్నారు. విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు.




# భారత్ 12.2 శాతం వృద్ధి రేటు సాధించకపోతే కష్టమే..



భారత్‌లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఆర్థిక వ్యవస్థ 12.2 శాతం వృద్ధి రేటుతో పెరగాల్సిందేనని ప్రముఖ ఆర్థిక సంస్థ మోర్గన్ స్టాన్లీ స్పష్టం చేసింది. లేని పక్షంలో లక్షల కొద్దీ భారతీయ యువతకు తమ సామర్థ్యాలకు తగిన అవకాశాలు లేక సామాజిక ఒత్తిడులు పెరిగే అవకాశం ఉందని చేతన్ అహ్యా సారథ్యంలోని మోర్గన్ స్టాన్లీ ఆర్థికవేత్తలు హెచ్చరించారు నిరుద్యోగితతో పాటు అండర్ ఎంప్లాయ్‌మెంట్ సమస్య భారత ఆర్థిక వ్యవస్థకు సవాలు విసురుతున్నాయని మోర్గన్ స్టాన్లీ ఆర్థికవేత్తలు హెచ్చరించారు. యువత నైపుణ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునే స్థాయిలో ఉద్యోగఉపాధి అవకాశాలు లేకపోవడాన్ని అండర్ ఎంప్లాయ్‌మెంట్ అని అంటారు.

ఇక భారతీయ యువత నిరుద్యోగిత రేటు 17.7 శాతంగా ఉందని తెలిపారు. అనేక మంది వ్యవసాయ రంగం వైపు మళ్లుతుండటంతో ఈ రంగంలో ఉపాధి రేటు గత 17 ఏళ్లల్లో ఎన్నడూ చూడని స్థాయికి చేరుకుందని అన్నారు

వ్యాపారాభివృద్ధి, ఎగుమతుల్లో వృద్ధి, మౌలికవసతుల కల్పన, నైపుణ్యాలు పెంచేందుకు భారీ స్థాయిలో సంస్కరణలు, వ్యాపార అనుకూల వాతావరణం ఏర్పాటుకు భారత్ తక్షణం నడుం బిగించాలని అన్నారు. లేని పక్షంలో భారత్ నిరుద్యోగిత ఉచ్చులో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చోదకశక్తిగా ఉండాలనుకుంటున్న కల సాకారమయ్యేందుకు మరింత సమయం పడుతుందని అన్నారు. వలసలు కూడా పెరిగే అవకాశం ఉందని తెలిపారు ( ఈసారి భారత వృద్ధి రేటు 6.3 శాతం నుంచి 6.8 శాతం వరకూ ఉండొచ్చని భారత్ అంచనా వేస్తోంది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఇంది ఎంత మాత్రం సరిపోదు. పైపెచ్చు, అమెరికా సుంకాలు, వీసాపై ఆంక్షలు పరిస్థితిని మరింత జటిలం చేశాయి. ఇక జూన్ నెలతో ముగిసిన త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి 7.8 శాతం వృద్ధి రేటు నమోదు చేయడం కలిసొచ్చే అంశం.

NATIONAL CONSUMER HELPLINE 1800- 11- 4000

## ఎన్‌సీహెచ్‌కు ఫిర్యాదుల వెల్లువ నేషనల్ కన్స్యూమర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్(ఎన్‌సీహెచ్)కి ఫిర్యాదులు వెల్లువలా వచ్చాయి. జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ ఆయా సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించడం లేదని ఎన్‌సీహెచ్‌కి 3 వేల మంది ఫిర్యాదు చేశారంట

ఈ విషయాన్ని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖారే తెలిపారు. ప్రతిరోజు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇప్పటి వరకు మూడు వేలకు పైగా వచ్చాయని, వీటన్నింటిని సీబీఐసీ(కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు)కు సమర్పించినట్టు ఆమె చెప్పారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను కొనుగోలుదారులకు బదిలీ చేయకుండా ఉండటానికి, తప్పుదారి పట్టించే డిస్కౌంట్ పద్దతులతో వినియోగదారులు మోసపోతున్నారని, వీటికి చెక్ పెట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు, అలాగే ఇందుకోసం త్వరలో నూతన టెక్నాలజీని సైతం అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు.




## లాభాల నుంచి నష్టాల్లోకి..

గత ఏడు సెషన్లుగా వరుసగా నష్టాలనే చవిచూస్తున్న దేశీయ సూచీలు మంగళవారం మాత్రం అదిరే లాభాలతో మొదలయ్యాయి. అయితే కాసేపటికి మళ్లీ కిందకు దిగి వచ్చాయి. ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను కిందకు లాగుతున్నాయి. ఫైనాన్సియల్, మెటల్ రంగాలు మాత్రం లాభాలను అర్జిస్తున్నాయి. గత ఏడు సెషన్లుగా వరుసగా నష్టాలనే చవిచూస్తున్న దేశీయ సూచీలు మంగళవారం మాత్రం అదిరే లాభాలతో మొదలయ్యాయి. అయితే కాసేపటికి మళ్లీ కిందకు దిగి వచ్చాయి. ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను కిందకు లాగుతున్నాయి. ఫైనాన్సియల్, మెటల్ రంగాలు మాత్రం లాభాలను అర్జిస్తున్నాయి. మార్కెట్ మొదలైన సమయంలో మొత్తం 16 రంగాలు లాభాలతో మొదలయ్యాయి. ప్రస్తుతం సూచీలు లాభనష్టాలతో దోబూచులాడుతన్నాయి.
సోమవారం ముగింపు (80, 364)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. ఒక దశలో 300 పాయింట్లకు పైగా లాభపడింది. అయితే ఆ తర్వాత మళ్లీ కిందకు దిగజారింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 30

# తుంటికి తక్షణ రక్షణ..

## శస్త్రచికిత్సలో అత్యాధునిక పద్ధతులు

### సర్జరీ తర్వాతి రోజే నడిచే వెసులుబాటు



**తుంటి ఎముకలు సాధారణంగా చాలా బలంగా ఉంటాయి. అంటే ఈ తుంటి ఎముకలు అంత సులువుగా దెబ్బతినవు. యుక్త వయసు వారిలో ఏదైనా పెద్ద ప్రమాదాల్లో గాయాలకు గురైనప్పుడు తప్ప తుంటి ఎముకలు విరగడం అన్నది జరగదు. నడుచుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటం, మెట్లు దిగుతూ జారిపడిన సందర్భాల్లో సాధ్యమైనంత వరకు తుంటి విరగదు. కానీ, వయసు పైబడిన వారిలో అంటే 60-70 ఏండ్లు దాటిన వారి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది. అలా నడుస్తూ కిందపడినా తుంటి ఎముక విరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనం కావడమే!**

పెద్ద వయసులో తుంటి ఎముక దెబ్బతింటే వాళ్లు కూర్చున్న చోటు నుంచి, పడుకున్న చోటు నుంచి పైకి లేవలేరు. నడవ లేరు కూడా! తుంటి ఎముక విరిగిన వారికి సరైన చికిత్స అందించకపోతే వాళ్లు మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల శరీరంలో కదలికలు లేకపోవడంతో కొత్త రోగాలు పలకరిస్తాయి. అయితే ఇలాంటి రోగులకు గతంలో చికిత్స చేయాలంటే కూడా వయసు కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. వాటిని అధిగమించి చికిత్స అందించేలోపు రోగులు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు అలాంటి సమస్యలను అధిగమించేందుకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నారు ఆర్థో వైద్య నిపుణులు. సర్జరీ జరిగిన మరుసటి రోజే రోగి లేచి స్వతహాగా నడవవచ్చుంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్సలో వచ్చిన అత్యాధునిక వైద్య పద్ధతులు ఏమిటి? వాటి వల్ల రోగికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

యుక్తవయసు వారిలో కంటే 60-70 ఏండ్లు దాటిన వృద్ధుల్లో ఎముకలు చాలా బలహీనంగా ఉంటాయి. దీనికి ప్రధాన కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతూ ఉంటుంది. ఇలా ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోవడాన్నే వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అంటారు. దీనివల్ల వృద్ధులు నడుస్తూ కిందపడిపోయినా లేక తేలికపాటి గాయాలైనా కూడా వారిలో ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా వృద్ధులు నడుస్తూ కాలు జారి కింద పడటం, లేదా తట్టు తగిలి పడటం, బాత్రూమ్‌లో జారి పడటం లాంటివి జరిగినప్పుడు వారిలో తుంటి ఎముక విరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# హై బీపీ సమస్య ఇబ్బంది పెడుతోందా?..


హై బీపీ.. ప్రస్తుతం ఈ సమస్య అందరిని ఇబ్బంది పెడుతోంది. వైద్యులు వద్దకు వెళ్లితే.. భారీగా ఫీజు వసూల్ చేస్తున్నారు. దీనితోపాటు అత్యంత ఖరీదైన మందులు రాస్తున్నారు. దీంతో సామాన్య మానవులు తట్టుకోలేక పోతున్నారు. అలాంటి వేళ.. హై బీపీ నియంత్రణకు ఇంట్లోనే సింపుల్ చిట్కాలు పాటిస్తే సరిపోతుంది.
ప్రస్తుతం హై బీపీ సమస్య అందరిని ఇబ్బంది పెడుతోంది. వైద్యులు వద్దకు వెళ్లితే.. భారీగా ఫీజు వసూల్ చేస్తున్నారు. దీనితోపాటు అత్యంత ఖరీదైన మందులు రాస్తున్నారు. దీంతో జేబుకు చిల్లు.. అది కూడా గట్టిగా పడుతుంది. అయితే ఇంట్లోనే మనం తినే.. తీసుకునే ఆహారంలో కొద్ది పాటు మార్పులు చేర్పులతో ఈ హై బీపీ సమస్యను దాదాపుగా నియంత్రించువచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అందుకు ఆరు చక్కటి పరిష్కారాలను వారు సోదాహరణగా వివరిస్తున్నారు.మొదటిది.. కీర దోసకాయ.. బీపీని నియంత్రించడానికి ఇది చాలా బాగా పని చేస్తుంది. కేజీ కీర దోసకాయ ఖరీదు చాలా స్వల్పంగానే ఉంటుందన్న విషయం అందరికి తెలిసిందే. వీటిని రోజు తీసుకోవడం ద్వారా సులభంగా హై బీపీని నియంత్రివచ్చు.
రెండోవది.. రాతి ఉసిరి (ఆమ్లా).. ఇందులో ఎన్నో పోషకాలతోపాటు విటమిన్లు సైతం ఉంటాయి. ఇది సహజ సిద్ధంగా లభిస్తుంది. అంతేకాకుండా దీని



వల్ల అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. ఇది శరీరాన్ని పూర్తిగా శుభ్రం చేస్తుంది. అంటే శరీరంలోని విషాన్ని పూర్తిగా తొలగించే శక్తి.. ఈ రాతి ఉసిరికి ఉంది. ఈ రాతి ఉసిరి.. షుగర్, హై బీపీలను తగ్గించడమే కాకుండా బరువు తగ్గడంలో సైతం కీలకంగా వ్యవహరిస్తోంది.
మూడోవది అన్ని కూరగాయలు.. మరి ముఖ్యంగా బెల్ పెప్పర్స్ (సిమ్లా మిర్చి). ఇందులో రంగులు ఉంటాయి. అంటే పసుపు, ఎరుపు, పచ్చని క్యాప్సికమ్ మిర్చి లభిస్తుంది. ఏ రంగులో ఉన్న ఈ మిర్చి తీసుకున్నా.. బీపీ మాత్రం నియంత్రణలోకి వస్తుంది. అలాగే క్యారెట్ సైతం బీపీ తగ్గడానికి సహాయపడుతుంది.
నాలుగోది.. ముల్లంగి (ర్యాడిష్) ఇది కొద్దిగా ఘాటుగా ఉంటుంది. అందుకే దీనిని తినడానికి ఎవరూ అంతగా ఇష్టపడరు. కానీ దీనిని కూరగా చేసుకుని తీసుకుంటే మాత్రం చాలా మంచిది.
ఐదోవది.. మజ్జిగ (బటర్ మిల్క్): చాలా పల్చగా చేసుకుని మజ్జిగ తాగాలి. అందులో కొద్దిగా జీలకర్ర పొడితోపాటు సొంపు పొడి వేసుకుని తీసుకుంటే వెంటనే రిలీఫ్ ఉంటుంది. పేగులు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. ఉదయం అందులో పొదీనా వేయాలి. ఈ మిశ్రమంలో ఆఫ్ టీ స్పూన్ ములగాకు పొడి కూడా వేసి బాగా మరిగించాలి. అనంతరం వడ పోసుకుని.. అందులో నిమ్మకాయ పిండుకుని తాగితే.. బీపీ వెంటనే కంట్రోల్ అవుతుంది. ఇది క్రమం తప్పకుండా ప్రతి రోజు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

# గుండెను కాపాడుకుందాం

గుండె నొప్పి ఒకప్పుడు 50 ఏళ్లు పైబడిన వాళ్లకు మాత్రమే వస్తుందని అనుకునేవాళ్లం. కానీ నేడు వయసుతో సంబంధం లేకుండానే చాలామంది గుండె పోటుకు గురవుతున్నారు. మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ గుండె గదులను నిర్బంధించి రక్త ప్రసారాన్ని నిలిపేయడం వల్ల అది గుండెపోటుకు దారితీస్తున్నది. భారతీయుల్లో ఒక ప్రత్యేకమైన కొలెస్ట్రాల్ కలయిక కనిపిస్తుంది. అదే 'అథెరోజెనిక్ డైస్లిపిడెమియా'. చాలామందిలో ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువ ఉండి మంచి కొలెస్ట్రాల్ తక్కువ ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) ఎక్కువగా ఉంటుంది. దీంతో ధమనులకు ప్రమాదం పొంచి ఉంటుంది. గుండె ఎంత సురక్షితం అని తెలుసుకోవడానికి కేవలం ఎల్‌డీఎల్ స్థాయిని మాత్రమే కాకుండా మొత్తం లిపిడ్ ప్రొఫైల్‌ను పరిగణించాలని వైద్యులు సూచిస్తున్నారు.అందులో భాగంగానే గుండె రక్షణ కోసం పలు సూచనలు చేస్తున్నారు. 'గుండె రక్షణకోసం కొలెస్ట్రాల్ నియంత్రణ తప్పనిసరి. అందులో భాగంగా సమతుల్య ఆహారం తీసుకోవాలి. కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, పప్పులు, నట్స్ ఎక్కవ తీసుకోవాలి. రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్ తగ్గించడం వల్ల గుండె సమస్యలు తగ్గి, కొవ్వులు మెరుగుపడతాయి. బరువు నియంత్రణ కూడా పాటించాలి. 5 నుంచి 10 శాతం వరకు బరువు తగ్గడం వల్ల ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వ్యాయామాన్ని ఔషధంగా భావించి ప్రతిరోజూ శారీరక శ్రమకు



కొంత సమయాన్ని కేటాయించాలి. కేవలం ఆహారం, వ్యాయామాలతో మాత్రమే సరిపెట్టుకోకుండా రెగ్యులర్ చెకప్‌లు సైతం చేయించుకోవాలి' అని వైద్యులు చెబుతున్నారు.



# హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజి

## సినిమా చూసాక చిరు రివ్యూ

పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి ÷–లక్లైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.





## బెట్టింగ్ యాప్‌ల కేసు ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు

సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం ఢిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.

## సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.





## మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ ఖన్నా

దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.




## ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

